
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
గురువారం 20 నవంబర్ 2025 పేజీలు 08







### "మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి"
## నినాదంతో
# చీరల పంపిణీ




◆ ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందాలి ◆ ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు ◆ రేషన్ కార్డు దారులందరికీ చీరలు పంపిణీ ◆ మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు ◆ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం ◆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు ఏకరూప చీరల పంపిణీ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ప్రతి మహిళకు చీర అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నడిపించేలా ప్రోత్సహిస్తుందని, మరిన్ని మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా ( మిగితా..2లో )

### ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
# పండుగలా జరపాలి
### - సీఎం రేవంత్ రెడ్డి

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని



పండుగలా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు, జిల్లాల కలెక్టర్లు, మహిళా సంఘాల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని దాదాపు ఒక కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" పేరిట గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల, పట్టణాలలో 35 లక్షల చీరలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ( మిగితా..2లో )



- ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు - గత సంవత్సరం కంటే 18 శాతం అధికంగా పన్ను వసూలు - గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ - రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యసేవల విలువను 10 లక్షల రూపాయలకు పెంపు- ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 8 వేల ఇండ్లు గ్రౌండింగ్ - 5 వేల ఇండ్లు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానందా

## సాండ్ బజార్ ద్వారా
## ఇసుక అక్రమ రవాణా నియంత్రణ






**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**
సాండ్ బజార్ ఏర్పాటు ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండలం బావురావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం కంటే 18 శాతం అధికంగా పన్ను వసూలు జరిగిందని, ఈ అభివృద్ధిలో అధికారుల పాత్ర అభినందనీయమని తెలిపారు. మిగితా..2లో

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి
### - ఐటిడిఏ.ఇంచార్జ్ పిఓ. యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఇంచార్జ్ యువరాజ్ మర్మాట్ అన్నారు. బుదవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను( బాలురు), నార్నూర్ జూనియర్ కళాశాల, తాడిహత్నూర్ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి రిజిస్టర్లు, తరగతిగదులు, ఆశ్రమ పాఠశాలలను మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల



ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసరమైన ఐరన్, సి విటమిన్ టాబ్లెట్లను అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వసతి గృహ పరిసరాలలో నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. నార్నూర్ జూనియర్ కళాశాలలో లాంగ్ ఆబ్సెంట్ ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయులను ప్రశ్నించి 100% హాజరు ఉండాలని ఉపాధ్యాయులను సూచించారు. తాడిహత్నూర్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి సిలబస్ ఎంతవరకు జరిగిందని అడిగి తెలుసుకుని పూర్తి కాకుంటే త్వరగా పూర్తిచేయాలని తెలిపారు, అలాగే నార్నూర్ కాటన్ మిల్లును సందర్శించి పత్తి యొక్క తేమ శాతంపై ఆరా తీసి ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు,నార్నూర్ తాసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసి జరుగుతున్న స్కీములు అందరికీ అందే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# “మహిళల ఉన్నతి - తెలంగాణ ప్రగతి” నినాదంతో చీరల పంపిణీ

**- ఇందిరమ్మ చీరలు ప్రతి మహిళకు అందాలి - ప్రభుత్వం మహిళలు ఆర్థిక స్వావలంబన పొందేందుకు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు - రేషన్ కార్డుదారులందరికీ చీరలు పంపిణీ - మహిళల ఆర్థిక అభివృద్ధికి వడ్డీ లేని రుణాలు - కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి....**

అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళల గౌరవం పెంచే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకే కాకుండా రేషన్ కార్డుదారులందరికీ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత అందించడం జరుగుతుందని, మహిళా సంఘాలకు బస్సులు అందిస్తూ వారిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వ్యాపారం చేయడానికి వెసులుబాటు ఉన్న ప్రతి రంగంలో మహిళలకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్లు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఇందిరా మహిళా శక్తి బజార్లు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు, రాష్ట్ర, జాతీయస్థాయిలో మహిళల ద్వారా ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా, ఆడబిడ్డల అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని మహిళలకు చీరలు అందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అధికారులను నియమించి స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో విడతల వారీగా మహిళలకు చీరలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, “మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి” నినాదంతో చీరల పంపిణీ జరుగుతుందని తెలిపారు. చీరల పంపిణీ సమయంలో ముఖ గుర్తింపు, ఆధార్ తీసుకోవాలని, సి పెక్ సర్వే వివరాల ఆధారంగా పంపిణీ జరపాలని తెలిపారు. మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాలలో మార్చి నుండి 35 లక్షల చీరలు, గ్రామీణ ప్రాంతాలలో ఈనెల 19 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణ సమయంలో అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో ఉక్కు సంకల్పంతో ఎదిగేందుకు ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రతి మహిళ ఎదగడానికి ప్రభుత్వం వడ్డీలేని



రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ కార్యచరణ ప్రకారంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, మొదటి విడతలోగ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల చీరలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో సుమారు 50 డిజైన్స్ నుండి చీరలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలోని రైతు వేదిక నుండి రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ హాజరుకాగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, ఏ పి ఎం లు,డిపిఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.



# సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణా నియంత్రణ

**- ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కేసులు - గత సంవత్సరం కంటే 18 శాతం అధికంగా పన్ను వసూలు - గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ - రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యసేవల విలువను 10 లక్షల రూపాయలకు పెంపు - ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 8 వేల ఇండ్లు గ్రౌండింగ్ - 5 వేల ఇండ్లు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు - రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఇందులో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని తెలిపారు. 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు మహిళల కొరకు చేపట్టిన ఉచిత బస్సు ప్రయాణం పథకంలో ఇప్పటి వరకు 8 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అందించిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యసేవల విలువను 10 లక్షల రూపాయలకు పెంచి అందించడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదల సంక్షేమం కోసం రేషన్ కార్డుల పంపిణీ చేపట్టి జిల్లాలో దాదాపు 20వేల నూతన రేషన్ కార్డులను అందించడంతో పాటు చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 8 వేల ఇండ్లు గ్రౌండింగ్ చేయబడి, 5 వేల ఇండ్లు బేస్ మెంట్ స్థాయి వరకు నిర్మాణాలు జరిగి బిల్లుల చెల్లింపులు జరిగాయని తెలిపారు. నిరుపేదలకు విద్య, వైద్యం భారం కాకూడదని లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన మరమ్మత్తులు, ఆర్. ఓ. ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనుల కొరకు 2 కోట్ల 50 లక్షల రూపాయలు, జూనియర్ కళాశాల కొరకు 1 కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూర్ లో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు ప్రాంతంలో డయాలసిస్ ప్లాంట్ ఏర్పాటు చేసి 6 యంత్రాల ద్వారా బాధితులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని, గ్రామాలలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాండ్ బజార్ ద్వారా ఇసుక అక్రమ రవాణాను అరికట్టి ప్రణాళిక




బద్ధంగా వినియోగదారులకు ఇసుకను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు ఇసుక తరలింపులో జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. ఇందారం ప్రాంతం నుండి మందమర్రి, భీమారం, జైపూర్ ప్రాంతాలకు, కోటపల్లి నుండి టి జి ఎం డి సి ద్వారా వినియోగదారులకు ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ బుకింగ్ లో అందిన వివరాల ప్రకారం వినియోగదారులకు ఇసుక పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని రైతు వేదికలో అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కొరకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. గడిచిన 2 సంవత్సరాలలో ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు 8 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. స్వయం సహాయక సంఘా లకు 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణ సదుపాయాన్ని కల్పించి ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సహించిందని, 30 లక్షల రూపాయల చొప్పున 16 ఎలక్ట్రిక్ బస్సులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తుల తయారీకి స్వయం సహాయక సంఘాల మహిళలకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన పొందే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు.

అనంతరం చెన్నూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో డివిజన్, మండల స్థాయి అధికారులతో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, ప్రతి పథకాన్ని మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, ఆసరా పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, గ్రామాలలో అంతర్గత రహదారులు, పారిశుద్ధ్యం ఇతర అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాల కల్పన దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

# పండుగలా జరపాలి

**- సీఎం రేవంత్ రెడ్డి**

**మొదటి పేజీ తరువాయి....**

మహిళా సమాఖ్య సభ్యులు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాలలు వంటి పలు రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అద్దె బస్సులు కేటాయించి మహిళలను యజమానులుగా మారుస్తున్నామని తెలిపారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సీఎం ప్రకటించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు సభ్యులైన ప్రతి మహిళతో పాటు 18 ఏళ్లు నిండిన అన్ని మహిళలకు చీరలు అందేలా




విభాగాలు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు 1,70,331 చీరలు కేటాయించగా, అందులో 1,14,681 చీరలు చేరుకున్నాయని, మిగతా 55,650 చీరలు త్వరలోనే అందనున్నాయని తెలిపారు. చీరలను సురక్షితంగా నిల్వ చేయాలని, నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిసెంబర్ 9లోపు పంపిణీ పూర్తి చేసి, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుండి 8 వరకు కార్యక్రమం నిర్వహించాలన్నారు. చీరలు పొందిన మహిళల వివరాలను ఫేస్ రికగ్నిషన్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాన్ని త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపారు. పెట్రోల్ బంకుల నిర్మాణానికి అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్, కుమార్ కుమార్, జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏపీడీ చరణ్ దాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, మండల మహిళా సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
గురువారం 20 నవంబర్ 2025

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**గుడిహత్నూర్ నవంబర్ 19 మేజర్ సూర్య న్యూస్:**

భారత మాజీ మహిళ తొలి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల కరుణాకర్ మాట్లాడుతూ, గరీబి హటావో



నినాదంతో దేశంలోని పేదల ఆకలి తీర్చిన ఘనత కేవలం ఇందిరా గాంధీకే దక్కుతుందని అన్నారు. భారతదేశ మహిళ ప్రథమ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయురాలు అని కొనియాడారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పక్క ఇల్లు నిర్మించి భూమిలేని నిరుపేదలకు భూములు పంచి భారతదేశంలోని నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పవర్ రాజు, ఏక్ నాథ్ పటేల్, రాథోడ్ గణేష్, రామారావు, శంకర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలను పరిమర్శించిన ఆడే గజేందర్

**బజార్ హాత్నూర్, నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

బజార్ హాత్నూర్ మండలంలోని బోస్ర మాజీ సర్పంచ్ సొంటకే లక్ష్మణ్ ఇటీవల మృతి చెందాడు. అలాగే బలాన్పు బలాన్ పూర్ గ్రామానికి చెందినర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రవి ఇటీవల మరణించాడు. రెండు కుటుంబాల మృతి గల కారణాలను బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఇరు కుటుంబాల ఇండ్లకు వెళ్లి వారు చిత్రపటాలకు పూలతో నివాళు లర్పించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈయన వెంట బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు జెలికె పాండురంగ్, సీనియర్ నాయకులు జలై జాకు, పాక్స్ డైరెక్టర్ గవ్వల రాజు యాదవ్, నాయకులు పోరెడ్డి నారాయణ, ఆత్మ డైరెక్టర్లు పసుపు రమణ, కనిందే మాధవ్, జంగు బాబు, కళ్లెం విటల్, జాదవ్ గణేష్, సయ్యద్ సల్మాన్, సురేష్, దేవేందర్, సూర్యవంశీ, పాండురంగ్, రాథోడ్ రమేష్, రామ్ కిషన్, జల్కే ముకుంద్, రాథోడ్ గోవింద్, ఆకుల రాథోడ్, గోవింద్, ఆకుల సుభాష్, గంగాధర్ పండు, దేవేందర్, సద్దాం, గజ్జల అశోక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

**నెన్నెల, నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

నెన్నెల మండల కేంద్రంలో భారత దేశ తొలి మహిళా ప్రధాని, భారత రత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సేవా పట్ల అంకితభావంతో, ధైర్యసాహసాలతో దేశాన్ని ప్రపంచ పటంలో ఎక్కించిన మహానేత ఇందిరాగాంధీ అని అన్నారు. ఐరన్ లేడీ ఆఫ్ ఇండియా గా పేరుగాంచిన ఆమె నాయకత్వం దేశ అభివృద్ధికి దృఢమైన పునాదులు వేసిందన్నారు. గ్రామీణ అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ఆమె చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొని యాడారు.ఈ కార్యక్రమంలో నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు కంపల రాజశేఖర్ నాయకులు బొమ్మెన హరీష్ గౌడ్,సుంకరి శ్రీనివాస్, గట్టు భానేష్,గడ్డం సాంబమూర్తి గౌడ్,తోట శ్రీనివాస్,చెన్నోజి శంకరయ్య. ,మోహిద్ ఖాన్, బొమ్మెన రాజా,తోడే బాపురెడ్డి, చొక్కల నాగేష్, ధారావత్ గణేష్,గోలేటి రాజారాం సంధ్య,పురంశెట్టి శ్రీనివాస్,నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రాన్ని ఒత్తిడి చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**- రానున్న రోజుల్లో బీసీ రిజర్వేషన్ కోసం ఉధృతంగా ఉద్యమిస్తాం**

**- రేపటి శాంతియుత ధర్నా రాస్తారోకోని విజయవంతం చేయండి**

**- బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్**

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్ అమలు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసిందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని కేంద్రం పై పోరాడాల్సిన రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెనుకడుగు వేయడం సిగ్గుచేటు అన్నారు. రేపు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ఉదయం 10 గంటలకు రాస్తారోకో నిర్వహించనున్నట్లు ఈ రాస్తారోఖోను, శాంతియుత ధర్నాను జిల్లాలోని బీసీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. డిసెంబరు ఒకటి నుండి జరిగే పార్లమెంట్ సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై పోరాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలన్నారు. బీసీలతో చెలగాటం ఆడితే ఊరుకునేది లేదని రానున్న రోజుల్లో ఓట్ల ద్వారా బీసీ వ్యతిరేక పార్టీలకు బుద్ధి చెప్తాం అన్నారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి, బీసీ సంక్షేమ సంఘం అసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

పరాయి పాలకుల అణచివేతపై తిరుగుబాటు జరిపి, మాతృభూమి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించినడానికి సైతం వెనకాడని స్వాతంత్ర సమర యోధురాలు వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలను రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక సింగరేణి పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఆమె వీరత్వాన్ని, పోరాట చరిత్రను స్మరిస్తూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థిని అంటే చదువు ఒకటే కాదని, భారతీయ సంస్కృతి అలవాట్లు నేర్చుకోవాలని సూచించారు. ఝాన్సీ లక్ష్మీబాయి 1828



వారణాసిలో మణికర్ణికా తంబేగా లో జన్మించిన ఆమె భారత స్వాతంత్ర పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని, చిన్నతనం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని 1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించి ఆమె ధైర్యానికి దేశభక్తికి ప్రతికగా నిలిచారు. ఝాన్సీ రాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858 జూన్లో మరణించారు. భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర సమరయోధురాలిగా గౌరవించబడిందని ఆమె ధైర్యం దూడ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని,విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాజేష్ పిహ్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం జీవన్, దేవమ్మ, అనుపమ, రూపాలత, ఆశాజ్యోతి, రవీందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు బ్లాంకెట్స్, యువతకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

**- ఏఎస్పీ చిత్తరంజన్**

**ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ కెరిమెరి మండలంలో "పోలీసులు మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా బాబీఝరి గ్రామపంచాయతీకి చెందిన లైన్ పటార్ గ్రామంలో 40 బ్లాంకెట్స్, గౌరీ గ్రామంలో 40 బ్లాంకెట్స్ పంపిణీ చేయడమే కాకుండా యువతకు వాలీబాల్ కిట్ ను అందజేశారు. పరంధోలి గ్రామంలోనూ యువతకు ప్రత్యేకంగా వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ ప్రాంతాల్లో తీవ్ర చలి, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ సేవ కార్యక్రమం చేపట్టినట్లు ఏఎస్పీ చిత్తరంజన్ తెలిపారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో కొత్తగా కనిపించే అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరిమెరి ఎస్సై మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరా గాంధీ జయంతిని

## ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రామకృష్ణాపూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసిన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలిగిరి కనకరాజు మాట్లాడుతూ.. భారతదేశపు కీర్తిని ప్రపంచం



నలుమూలలా చాటిచెప్పిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీ ని, ఆమె రాజకీ య, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడుదొడు కులను ఎదుర్కొని శక్తిమంత మైన నాయకురాలిగా భారతదేశ చరిత్ర లో చిరస్థాయిగా నిలిచిపోయిందని కొనియాడారు. బ్యాంకుల జాతీయ కరణ, జమీందారీ వ్యవస్థ రద్దు,గరీబీ హఠావో, 1 అఫ్ 70 గిరిజన చట్టం వంటి గొప్ప పథకాలతో భారతదేశ అత్యున్నత ప్రధానిగా ఇందిరాగాంధీ నిరూపించు కున్నారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్లూరి కళ్యాణ్, యూత్ కాంగ్రెస్ మొకి నపల్లి రామకృష్ణ, బోనగిరి రవీందర్, ఎర్రబెల్లి రాజేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, మారేపెల్లి రాజయ్య, నాగులు, రాజకుమార్, కనుక్కుట్ల కనకయ్య, సరేష్, భైర మల్లేశం, ప్రేమ్ మహిళా నాయకురాలు శారదా తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థలలో ఉచిత విద్యను అందించాలి

**పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్**

**నిర్మల్ ప్రతినిధి , నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సింగర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థలలో ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పిల్లలకు పూర్తిగా ఉచిత విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ నుంచి జీవో ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు పరచడం లేదు, దీనిపైన డిఈవో దృష్టి సాధించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలనే డిమాండ్ ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ ల పిల్లలకు ఉచిత విద్య అందించలేకపోవడం చాలా బాధాకరమని, సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలని సమాజ అభివృద్ధిలో జర్నలిస్టల పాత్ర పనితీరు ప్రధానమైనదని నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉండి సమస్య పరిష్కారాన్ని కృషిచేస్తున్న అర్హులైన జర్నలిస్టు పిల్లలకు 100% రాయితీతో పూర్తిగా ఉచిత విద్యను అందించాలని కోరుతున్నాం.

## సోషల్ మీడియా వినియోగ దారులు బాధ్యతాయుతంగా నడుచుకోవాలి

**-సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**-జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

**నిర్మల్ ప్రతినిధి ,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

సోషల్ మీడియా వేదికలపై ఎవరైనా అనుచిత లేదా గౌరవం దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసినా, అలాంటి ప్రవర్తనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల స్పష్టం చేసారు. వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు, మహిళలు, చిన్నారులు, వర్గాలు, ధార్మిక భావాలు, ప్రభుత్వ అధికారులు మొదలైన వారిపై అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు వార్తలు లేదా అపోహలు పుట్టించే పోస్టులు పెడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు అని అన్నారు. ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా... వారు శిక్షార్హులే అని హెచ్చరించారు.సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఏదైనా అనుమానాస్పద పోస్టులు గమనించినప్పుడు వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలియజేసారు.

# చలికాలంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

**- ప్రమాదాల నివారణ కై జిల్లా పోలీసులు రోడ్ సేఫ్టీ క్లబ్ ప్రారంభం.**
**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా నందు శీతాకాలం ప్రారంభం సందర్భంగా తెల్లవారుజామున తీవ్రమైన పొగ మంచు ఏర్పడుతోంది. దీనివల్ల రహదారులపై కనుచూపు 10–20 మీటర్లకే పరిమితమవుతూ, వాహనాలు ఒకదానికొకటి చూడకముందే ఢీకొనే సంఘటనలు సంభవించే అవకాశాలు ఉన్నందున, అదేవిధంగా దీనికి తోడు డ్రైవర్లు నిద్రలేమితో (డ్రౌజీ) వాహనాలు నడపడం, అలాగే కొంతమంది తమ వాహనాలను ప్రధాన రహదారులపై ఎలాంటి లైట్లు లేదా రిఫ్లెక్టివ్ గుర్తులు లేకుండా పార్క్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారాలు ఎక్కువ శాతం ఉందని శీతాకాలంలో ప్రజలు పాటించాల్సిన సూచనలు ఈ క్రింద వెల్లడించారు అవసరం లేని ప్రయాణాలు మానుకోవలి: పొగ మంచు అత్యధికంగా ఉన్న సమయాల్లో (ఉ. 4 గంటల నుండి 8 గంటల వరకు, రా. 10 గంటల తరువాత) ప్రయాణాలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. హెడ్‌లైట్లు తప్పనిసరిగా లో బీమ్‌లో ఉంచాలి: హై బీమ్ పొగ మంచులో ప్రతిబింబించి మరోవైపు మనముందున్న రహదారిని కనబడకుండా చేస్తుంది. ఫాగ్ లైట్లు



ఉంటే వాటిని ఉపయోగించాలి: ఇవి రహదారికి తక్కువ ఎత్తులో వెలుగునిస్తూ ముందున్న భాగాన్ని స్పష్టంగా కనిపించేలా చేస్తాయి. సేఫ్టీ డిస్టెన్స్ పాటించాలి: ముందున్న వాహనం నుండి సాధారణ కంటే మూడు రెట్లు ఎక్కువ దూరం పాటించాలి. ఆకస్మిక బ్రేకులు వేయకుండా ఉండాలి. బదులుగా నెమ్మదిగా, తక్కువ వేగంతో డ్రైవింగ్ చేయాలి. స్టే ఇన్ లైన్ డ్రైవింగ్: రోడ్ మార్కింగ్ లైన్స్ కనబడకపోయినా రహదారి అంచులను అనుసరిస్తూ డ్రైవింగ్ చేయాలి. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే హాజర్డ్ లైట్లు ఆన్ చేయాలి: ప్రయాణ సమయంలో నిరంతరం హాజర్డ్ లైట్లు ఆన్ చేయడం ఇతర డ్రైవర్లను గందరగోళానికి గురిచేస్తుందని రాత్రి సమయంలో నల్లటి బట్టలు ధరించ కూడదు తద్వారా వేరే వాహనాలకు కనిపించడంలో ఇబ్బంది కలుగుతుందని అలాగె పోలీసులు నూతనంగా జిల్లాలో రోడ్ సేఫ్టీ క్లబ్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రమాదాల నివారణకే చర్యలు చేపడుతున్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులపై రాత్రి ప్రత్యేక నైట్ పెట్రోలింగ్ బృందాలను నియమిస్తున్నారు. పొగ మంచు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. ప్రమాదకర ప్రదేశాల్లో స్పీడ్ కంట్రోల్ డ్రైవ్స్, డ్రంక్ & డ్రైవ్, ఓవర్‌స్పీడ్ చెక్కింగ్ మరింత ముమ్మరం చేయబడుతున్నాయి. రహదారిపై నిలిచిన, చెడిపోయిన వాహనాలను వెంటనే తొలగించే చర్యలు తీసుకోమని సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసులు చేపడుతున్న చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత కీలకం. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. శీతాకాలం మొత్తం ఈ సూచనలు కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి:ఆత్రం సుగుణక్క

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్



పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సుగుణక్క ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుగుణక్క కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణాలు త్యాగం చేస్తే, ఆ తర్వాత అనంతరం దేశ సమగ్రత, ఐక్యత కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీది అన్నారు. చివరి రక్తం బొట్టు వరకు దేశ సమగ్రత కోసం కృషి చేశారన్నారు. ప్రతీ గ్రామంలో భూసేకరణ చేసి, ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టి ఇల్లు నిర్మించి పేదవాడి ఆత్మ గౌరవం కాపాడారని, దున్నే వాడిదే భూమి అనే నినాదంతో భూములు పంపిణీ చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగు అయిందని, కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సుగుణక్క పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగపూర్ మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్, పులిమడుగు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సంతోష్ జాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు తిత్రే గోవింద్,రాజక్క, లలిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతికి కారణమైన వారిపై
# కఠిన చర్యలు తీసుకోవాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల మస్కాపూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మృతికి కారణమైన ప్రధాన ఉపాధ్యాయుని పై చర్యలు తీసుకోవడంలో మండల, జిల్లా విద్యాధికారులు విఫలమవుతున్నారు అని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కన్వీనర్ దిగంబర్ మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ జెడ్పీఎస్ఎస్ లో పాఠశాలలో గత 15 రోజుల క్రితం అకారణంగా, విద్యార్థికి టిసి ఇవ్వడంతో విద్యార్థి మనస్థాపానికి గురై చనిపోవడం జరిగింది అని అన్నారు. కానీ ఇప్పటివరకు విద్యార్థి చావుకి కారణం అయిన ఆ ప్రధానోపాధ్యాయునిపై అధికారులు చర్యలు తీసుకోలేకపోవడంపై పలు అనుమానాలకు దారి తీస్తుంది అని అన్నారు. కావున విద్యార్థి మృతికి కారణమైన ప్రధానోపాధ్యాయుడిపై విద్యాశాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, ప్రధాన ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని




కోరారు. ఇందులో నాయకులు కార్తీక్, రాహుల్ , విశాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను సందర్శించిన అధికారులు

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**


నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని బావా పూర్(కె) గ్రామంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్లను ఎంపీడీవో రమాకాంత్, ఎంపీఓ చిక్యాల రత్నాకర్ రావు లు సందర్శించినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉన్నారు.



# జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ




పనులను వేగవంతం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఏ పి ఓ లు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి, ఇంటి పన్నుల వసూలు, సెర్ప్ కార్యకలాపాలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.టి.జి లకు మంజూరు చేసిన ఇండ్ల పనులను 100 శాతం ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని లబ్ధిదారులు ఇసుకను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయాలని, ఇండ్ల యజమానులకు డిమాండ్ నోటీసులు జారీ చేసి ఇంటి పన్నులు వసూలు చేయాలని తెలిపారు. సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఏకరూప చీరల పంపిణీకి కార్యచరణ రూపొందించాలని సూచించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనులు కల్పించేందుకు పని ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ దళ్ పట్టణ కమిటీ ఎంపిక

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణ భజరంగ్దళ్ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. పట్టణ సంయోజక్ గా మల్కిరి సంజయ్, పట్టణ విద్యార్థి ప్రముఖ్ గా ఎడ్ల సాయి ప్రణీత్,పట్టణ బలోపాసన ప్రముఖ్ గా లాండేరి రాజు లు ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్,జిల్లా విద్యార్థి ప్రముఖ్ తంగళపెల్లి రాజశేఖర్, బజరంగ్దళ్ నాయకులు జోగు లోకేష్,చిలుకూరి చంద్రశేఖర్,తాళ్ల భూమేష్, సాయికుమార్, ప్రతాప్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు


**బేల, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రిగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, వామన్ వంకాడే, ఆడే శంకర్,మాడవి చంద్రకాంత్, శంకర్ బొక్రె, అవినాష్ గోడే,కన్నె రాజు, కరీం తదితరులు పాల్గొన్నారు.



# 18 సం.లు నిండిన ప్రతి మహిళకు చీర అందించాలి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ మహిళా శక్తి క్రింద ఏకరూప చీరలు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి మహిళకు ఏకరూప చీరల పంపిణీ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, సెర్ప్ అధికారులు, జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి మహిళకు పారదర్శకంగా చీరల పంపిణీ చేయాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండుగ వాతావరణం లో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, గ్రామీణ అభివృద్ధి అధికారులు, జిల్లా, మండల సమాఖ్య సభ్యులు, ఐ కె పి ఏ పి ఎం లు, డి పి ఎం లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇప్పటివరకు 35 వేల 758 ఏకరూప చీరలు వచ్చాయని, ఇంకా రావలసి ఉందని తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళల ఉన్నతి -తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో చీరల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా కాగజ్ నగర్ సబ్ కలెక్టర్, ఆసిఫాబాద్ నియోజకవర్గానికి నోడల్ అధికారిగా ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి వ్యవహరిస్తారని, ప్రతి మండలానికి ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ సమాఖ్య సభ్యుల భాగస్వామ్యంతో చీరల పంపిణీ చేపడతామని తెలిపారు.

జిల్లా మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళలకు ఏకరూప చీరలు పంపిణీ చేయడం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలుపగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, స్పెషల్ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాలల కోసం పిల్లల చిత్రాల

# ప్రత్యేక ప్రదర్శన

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో బాలల కోసం సినిమా థియేటర్లలో పిల్లల చిత్రాల ప్రత్యేక ప్రదర్శన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. డిసెంబర్



31వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జిల్లాలోని సినిమా థియేటర్లలో పాఠశాలల విద్యార్థుల కొరకు ప్రత్యేక చిత్ర ప్రదర్శన చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థికి గ్రామీణ ప్రాంతాలలో 25 రూపాయలు, పట్టణ ప్రాంతాలలో 30 రూపాయలుగా టికెట్ ధర నిర్ణయించడం జరిగిందని, థియేటర్ల పరిధిలోని అన్ని పాఠశాలలు తమ విద్యార్థులకు చిత్ర ప్రదర్శన తిలకించేలా చర్యలు తీసుకోవాలని, 3 రోజుల ముందుగా పాఠశాలల యాజమాన్యాలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. పోలీస్, విద్య, రెవెన్యూ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాఠశాలల విద్యార్థులు బాలల చిత్రాలను తిలకించేందుకు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు.

## మంచిర్యాల జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు తీసుకురావడం అభినందనీయం

**మంచిర్యాల,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో



గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, రెవెన్యూ శాఖ ఉద్యోగులతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలుకు కేటాయించిన స్థలం పరిశీలన

## - విశ్వసముద్ర కన్స్ట్రక్షన్స్ కంపెనీ జీఎం మహీధర్

**బెల్లంపల్లి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్:**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి బెల్లంపల్లిలో కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని విశ్వసముద్ర కన్స్ట్రక్షన్ కంపెనీ జనరల్ మేనేజర్ టి. మహీధర్ బుధవారం టీ జీ ఈ డబ్ల్యూ ఐ డి సి అసిస్టెంట్ ఇంజనీర్ గుండేటి వినయ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. పట్టణంలోని శాంతిఖని- సుభాష్ నగర్ బస్తీల మధ్య రెవెన్యూ శాఖ కేటాయించిన 25 ఎకరాల స్థలాన్ని జీఎం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రశాంతమైన వాతావరణం నీటి లభ్యతగల అనువైన స్థలాన్ని కేటాయించడంతో ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. బెల్లంపల్లి తో పాటు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి, చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామాల్లో సైతం తమ కంపెనీ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నట్లు జీఎం తెలిపారు. ఈ మేరకు పాఠశాలలకు కేటాయించిన స్థలాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఈ పాఠశాలలను నిర్మిస్తామని



ఆయన వివరించారు. ఆయన వెంట విశ్వముద్ర కన్స్ట్రక్షన్ కంపెనీ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**బేల, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సిఐ శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ లో మెడికల్ ఆఫీసర్ వంశీ కృష్ణతో కలిసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతలో భాగంగా పలువురికి ప్రథమ చికిత్స బాక్స్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిపిఆర్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమని అన్నారు.ఇటీవల కాలంలో ఆకస్మిక గుండెపోటు వలన అనేక మంది వ విలువైన ప్రాణాలు కొలుపుతున్నారని దీని నివారణ చేయాలంటే సిపిఆర్ గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని పేర్కొన్నారు. సిపిఆర్ వలన ఆకస్మిక గుండెపోటు నుంచి కాపాడే ప్రయత్నం చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**కాసిపేట,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
కాసిపేట మండలంలో ఇందిరా గాంధీ 108 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆత్మ చైర్మన్ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిమైదం రమేష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు గోలేటి స్వామి,జాడి శివ, అక్కిపల్లి రాజేష్,షారూఖ్, కుర్మా నర్సయ్య,దేవేందర్, వేణు అడ్డిషేర్ల రాజేశం, అయిలి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టాలి

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 19 సూర్య మేజర్ న్యూస్**
సమాజములో బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి, మౌనిక తెలిపారు. బుధవారం ఖానాపూర్ మండలం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహ వ్యతిరేక అవగాహన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఆడ,మగ పిల్లలు మేజర్ లుగా మారే వరకు వివాహాలు చేయవద్దని కోరారు.చిన్న వయసులో శరీర, మానసిక ఎదుగుదల తక్కువగా ఉంటుందని, ఇలాంటి సమయంలో పెండ్లీలు చేసి ఇబ్బందుల పాలు కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తో తొంటి శంకర్,కుర్ర శేఖర్,జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య,శోభారాణి, దీప్తి,అంగన్వాడీ టీచర్లు రాజమణి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహమ్మదాబాద్ వాసి హైదరాబాదులో మృతి

**జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన రామ్టెంకి సిద్ధార్థ (22) అనే విద్యార్థి హైదరాబాదులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బైకుపై వెళ్తున్న సిద్ధార్థ ను ఎదురుగా వస్తున్న ఆటో బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 4న మహమ్మదాబాద్ చింతగూడ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ్టెంకి శంకర్ అనే వ్యక్తి తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ తరుణంలోనే కుమారుడు సిద్ధార్థ రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు సమాచారం రావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రామ్టెంకి శంకర్ అమృతలు కన్నీరు మున్నీరయ్యారు. ఈ దంపతులకు కుమార్తె అర్పిత కుమారుడు సిద్ధార్థ లు ఉన్నారు. కుమార్తె అర్పిత జన్నారం మండల కేంద్రంలో గల ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్నారు. చేతికొచ్చిన కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మహమ్మదాబాద్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**
భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మండల పార్టీ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, పంకజ, లక్ష్మీ, దుమల్ల రమేష్, ముత్యం సతీష్, అబ్దుల్ ముజ్జు, గాజుల సత్తయ్య, మహమ్మద్ అజార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
గురువారం 20 నవంబర్ 2025

## సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ నవంబర్ 19 సూర్య మెజార్ న్యూస్**

మండలంలోని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో బోథ్ మండలానికి చెందిన లాలీ బాయ్ జాదవ్ కు రూ, 13,500 ల చెక్కును లబ్ధిదారునికి



అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

**నేరడిగొండ నవంబర్ 19 సూర్య మేజన్ న్యూస్**

మాజీ భారత దేశ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కాంగ్రెస్ నాయకులు వేడుకలను నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆడే వసంతరావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆడే వసంతరావు మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశ






అభ్యున్నతి కోసం అమోగమైన సేవలను చేశారని , అలాగే మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలో జాతీయ భద్రత బలోపేతం కావడంతోపాటు వ్యవసాయ రంగం సహ పలు కీలక రంగాల్లో భారతదేశం స్వాలంబన దిశగా అడుగులు వేసిందని పేర్కొన్నారు. ఈ జయంతి వేదికలో పి.ఎస్ చైర్మన్ మండల రమేష్, జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, నగేష్, రమేష్ రెడ్డి, కపిల్ దేవ్,శంకర్,బానోతు వసంతరావు,రాథోడ్ వసంతరావు, విలాస్,రఘునాథ్ అశోక్, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ

**కాగజ్నగర్,నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్‌నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ దండే విఠల్ నివాసం లో పెంచికలపేట్ గ్రామానికి చెందిన సుంకరి భాగ్య కి కాగజ్నగర్ పట్టనా నికి



చెందిన సమీర్ కి పోతరాజుల కవిత కి సీఎం సహాయనిధి చెక్కులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ సీఎం సహాయనిధి పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఆపద సమయంలో సంజీవినీలా పని చేస్తోందని పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సిర్పూర్ నియోజకవర్గ

## ఆత్మ కమిటీ చైర్మెన్ గా తాళ్ళపెల్లి రామారావు

**కాగజ్నగర్, నవంబర్ 19,సూర్య మేజర్ న్యూస్:**

ఎమ్మెల్సీ దండే విఠల్ ని కలిసిన నూతన ఆత్మ చైర్మెన్ సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ గా తాళ్ళపెల్లి రామారావు నియామకం జరిగినట్టు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆత్మ కమిటీ సభ్యులతో కూడిన పత్రాన్ని రామారావు కి అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో సిర్పూర్ నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ గా నియమించిన ఎమ్మెల్సీ దండే విఠల్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)

## జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి

**కాగజ్నగర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం దాంటంగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లను సందర్శించి విద్యా బోధన తీరు, వసతుల కల్పన, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వసతి గృహ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశు భ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ నాణ్యత లో రాజీ లేకుండా పనులు చేపట్టాలని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనుల పురోగతి నివేదికను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి





పనులను అధికారులు సమన్వయం తో పనిచేసి సమర్థవంతంగా నిర్వ హించా లని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ వేల్పుల రాజేందర్, మండల విద్యాధి కారి వాసాల ప్రభాకర్, ఇంజనీ రింగ్ అధికారులు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పాలనలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

పేదరికం నిర్మూలన, రైతు, పేదల సంక్షేమ పథకాలపై కృషి చేసిన భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 108 వ జయంతి వేడుకలు మందమరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎనలేని కృషి చేశారని, ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పలుమార్లు విజయకేతనం ఎగురవేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని, అందుకే పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని తెలియజేశారు. పేద ప్రజల సంక్షేమం కోరిన ఏకైక ప్రధాన మంత్రి ఇందిరమ్మ అని కొనియాడారు. రానున్న రోజులలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నెన్నో పథకాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### షీ టీం పై విద్యార్థులకు అవగాహన

## మహిళల భద్రతకై షీ టీం ద్వారా ప్రత్యేక సేవలు

**జైపూర్ ,నవంబర్ 19 ,సూర్య మేజర్ న్యూస్**

మహిళల భద్రతకై షీ టీం ద్వారా ప్రత్యేక సేవలు అందిస్తున్నామని మంచిర్యాల జిల్లా షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ హైమ పేర్కొన్నారు. జైపూర్ మండలంలోని ముదికుంట ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పోలీస్ షీ టీం యాక్టివిటీస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హైమ మాట్లాడుతూ విద్యార్థినిలు ఆకతాయిల వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని చెప్పారు. లేదా 6303923700, 8712659385 మంచిర్యాల జిల్లా షీ టీం వాట్సాప్ నంబర్లను గుర్తుంచుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. షీ టీం సేవలు వాటి ఉద్దేశాన్ని వివరిస్తూ విద్యార్థుల కోసం షీ టీం లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, గ్రామ ప్రధాన కూడలిలో నిత్యం పోలీస్ నిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### 'కేరళ లక్కీడ్రా' పేరిట సైబర్ నేరగాళ్ల వల

## ఒక్క యూట్యూబ్ వీడియోతో రూ. 56,299 లూటీ

## ఆఫర్ గెలుచుకోవాలంటే ముందస్తుగా నగదు చెల్లించమంటే అది మోసమని గ్రహించాలి

### -ఎస్సై రాజశేఖర్

**మందమర్రి, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

లక్కీ డ్రా పేరుతో సైబర్ మోసం వెలుగు చూసింది. సైబర్ నేరగాళ్లు సందర్భానికి తగ్గట్టుగా రోజుకో కొత్త కోణంలో నేరాలకు పాల్పడుతున్నారు. ఆన్? లైన్?లో విక్రయాలు భారీగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త దందా మొదలుపెట్టారు. మండలంలోని ఊరు రామకృష్ణాపూర్ వాసి యూట్యూబ్‌లో ప్రసారమైన 'కేరళ లక్కీ డ్రా' పేరుతో చేసిన మోసపు వీడియోను చూసి ఏకంగా రూ. 56,299 పోగొట్టుకున్నాడు. లాటరీల పేరుతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని




పోలీసులు పలు మార్లు సూచించినప్పటికీ ఈ సంఘటన మరోసారి తీవ్రంగా హెచ్చరిస్తోంది. బాధితుడు యూట్యూబ్‌లో కనిపించిన 'కేరళ లక్కీ డ్రా' వీడియోను చూసి, అందులోని వివరాల మేరకు కేవలం రూ. 20 చెల్లించి ఫోన్‌పే ద్వారా లాటరీ టికెట్ కొనుగోలు చేశారు. అనంతరం బాధితుడి సెల్ కు గుర్తు తెలియని నెంబర్ నుండి వాట్సాప్ మెసేజ్ వచ్చింది. అందులో 'లక్కీ డ్రా' ద్వారా ఐదు లక్షలు గెలుచుకున్నట్లు తెలిపారు. ఈ బహుమతిని పొందాలంటే 'ప్రాసెస్ ఫీజు' క్రింద రూ. 4,999 చెల్లించాలని కోరగా, బాధితుడు ఆ మొత్తాన్ని చెల్లించారు. ఆ తర్వాత, మోసగాళ్లు అదే నెంబర్ కి మరోసారి పది వేలు, మరల ఇరవై వేలు చెల్లించాలని ఒత్తిడి చేయగా, బాధితుడు విడతలుగా ఆ డబ్బులు కూడా పంపారు. కొన్ని రోజులు గడిచిన తర్వాత మరల కాల్ చేసి డబ్బులు పంపమని ఒత్తిడి చేయడంతో, గెలుచుకున్న డబ్బులు వస్తాయనే ఆశతో బాధితుడు కోరిన మొత్తాన్ని చెల్లించాడు. చివరిగా రూ.7,799 కూడా పంపించడంతో, మోసగాళ్లు బాధితుడి నుండి మొత్తంగా 56,299 రూపాయలు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ జరిగిన మోసంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ప్రజలు ఇలాంటి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే 'మీరు లాటరీ/బహుమతి గెలిచారు' అనే సందేశాలను, కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని, బహుమతిని అందుకోవడానికి ప్రాసెసింగ్ ఫీజు, ట్యాక్స్, ఇన్సూరెన్స్ వంటి ఏ కారణంతో డబ్బు అడిగినా, అవి 100 శాతం మోసపూరితమైనవిగా గుర్తించలని, మీ బ్యాంక్ వివరాలు, ఓటిపి, సివివి వంటి అత్యంత ముఖ్యమైన వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు. ప్రజలు ఇలాంటి మోసాలకు గురైతే, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో గాని సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు.

## సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**కుబీర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని నిగ్వా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ చైర్మన్ కదారి నరేష్ సహకారంతో పదివేల రూపాయల విలువగల టై,బెల్ట్, ఐడి కార్డులను విద్యార్థులకు అందజేశారు. ఈ



సందర్భంగా మండల విద్యాధికారి ఆర్. విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని, సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాల బలోపేతం అవుతాయని, తమవంతుగా సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాంపల్లి నాగభూషణ్, తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిలకరి రాజేశ్వర్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యాయులు ప్రవళిక, సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలను విడుదల చేస్తున్న
## మాలమహానాడు నాయకులు

**- ఈనెల 26న జరిగే రాజ్యాంగ హక్కుల సాధన కరపత్రాలు విడుదల**

జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : ఈ నెల 26న రాజ్యాంగ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం జన్నారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా



జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ పిలుపు మేరకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందేల బెంజిమెన్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాల మహానాడు కార్యకర్తలు ఢిల్లీకి తరలి రావాలని నాయకులు కోరారు. కరపత్రాల విడుదల కార్యక్రమములో జాతీయ మాల మహానాడు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బందేల బెంజిమెన్, జిల్లా నాయకులు అక్క వత్తుల దేవయ్య, పిట్ల రాజారావు, అల్లాటి నరసయ్య, కంద్లె తిరుపతి, శంకర్, దుర్గం అమృతరావు, కంబాల రాజన్న, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**- సాయిబాబా ఆలయానికి దారి చూపాలని ఎమ్మార్వోకు వినతి**

జన్నారం, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్ : జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల సాయిబాబా ఆలయం వరకు వెళ్లడానికి రామాలయం టెంపుల్ నుంచి దారి చూపాలని కోరుతూ బుధవారం పొనకల్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సాయిబాబా ఆలయానికి సరిగా దారి లేకపోవడంతో భక్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సర్వే చేయించి దారి మార్గం చూపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ముల్కల్ల ప్రభాకర్, చిట్టిబాబు, కృష్ణ, భాస్కర్ తదితరులు ఉన్నారు.



## బొగ్గు గని పెన్షన్ దారులకు కనీస పెన్షన్ నెలకు పదివేలు చెల్లించే విధంగా బిఎంఎస్ కృషి చెయ్యాలి

**- సింగరేణి విశ్రాంత ఉద్యోగులు**

**నస్పూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

మృత్యు గృహ లాంటి బొగ్గు గనులలో తమ ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి 30 నుండి 35 సంవత్సరాలు తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి తల్లికి సిరులు కురిపించి పదవి విరమణ పొందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ నెలకు పదివేల రూపాయలు చెల్లించే విధంగా బిఎంఎస్ కేంద్ర నాయకులు కృషి చేయాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సింగరేణి విశ్రాంత పెన్షనర్లకు కనీస పెన్షన్ పదివేల వరకు చెల్లించే విధంగా బిఎంఎస్ నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 350 నుండి 1000 రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న పెన్షనర్లు వేలాది మంది ఉన్నారని, అట్టి పెన్షన్‌తో భార్యాభర్తలు కూడా బతకలేని పరిస్థితులలో జీవనాన్ని సాగిస్తున్నారని, కనీసం రోగాలు నొప్పులు వస్తే వైద్య సౌకర్యాలు కూడా పొందలేక తనువు చాలిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 21న కేరళ రాష్ట్రంలో నీ కొచ్చిన్ లో గల తాజ్ మహల్ హోటల్లో జరిగే సీఎం పిఎఫ్ 185వ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ పదివేలు చెల్లించే విధంగా నాయకులు డిమాండ్ చేయాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వెయ్యిలోపు పెన్షన్ పొందుతున్న సింగరేణి బొగ్గు పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్ ఇవ్వడానికి సూచనప్రాయంగా అంగీకరించాలని, పత్రిక ముఖంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కానీ వెయ్యి రూపాయల లోపు పెన్షన్ పొందుతున్న విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని అధికార పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కానీ అధికారులు కానీ ఎక్కడ ప్రకటించలేదనేది ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, విశ్రాంత సంఘం నాయకులు గూడ రాజిరెడ్డి, ఏ గంగయ్య, గోపతి లక్ష్మణ్, జి శ్రీనివాస్, ఏ రాజేశం, భూమయ్య, పోసన్న తదితరులు పాల్గొన్నారు.



# ఈ అవార్డు మనందరి కృషి ఫలితం" లిజిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్ :**

జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, సోమ రాజేశ్వర్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు భారీగా చేరుకుని కలెక్టర్‌ను అభినందించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నుండి క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గుస్సాడి నృత్యాలు, బతుకమ్మ, బోనాల నృత్యాలు, మహిళల సందడి,





అధికారులు, సిబ్బంది ఉత్సాహపూర్వకంగా పాల్గొనడం వలన ర్యాలీ సందడి వాతావరణాన్ని సృష్టించింది. కలెక్టర్ దంపతుల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ జాతీయ పురస్కారం వ్యక్తిగతంగా నాది కాదని, మనందరి కృషి, నిబద్ధతకి వచ్చిన గుర్తింపు అన్నారు. ఆదిలాబాద్ ప్రజల ప్రేమ, సత్కారం తనకు అపారమైన ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. అక్షరక్రమంలో ముందే ఉండే ఆదిలాబాద్, అభివృద్ధిలో కూడా ముందువరుసలో ఉండేలా కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అమలైన రైన్వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, లోతుదిద్దడం, వాటర్ స్మార్ట్



విలేజ్ కార్యక్రమాలు, గ్రామ జల్ కమిటీల భాగస్వామ్యం, పాఠశాల స్థాయిలో నీటి సంరక్షణ ప్రచారం వంటి విస్తృత చర్యల ఫలితంగానే ఈ జాతీయ గుర్తింపు లభించిందని వివరించారు. దక్షిణ జోన్‌లో మొదటి స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని, కేంద్రం ప్రకటించిన రూ. 2 కోట్లు జల సంరక్షణలో మరిన్ని వినూత్న కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు. న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అత్యంత గౌరవకరమైందని చెప్పారు. ఈ పురస్కారం మనందరికీ ప్రేరణ. ఆదిలాబాద్‌ను దేశవ్యాప్తంగా జల సంరక్షణకు ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతాం అని కలెక్టర్ హామీ ఇచ్చారు.ర్యాలీ అనంతరం క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, అధికారులు మరియు సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## పోలీసు వాహనంలో వీడియో తీసిన
# ఇద్దరిపై కేసు నమోదు, అరెస్టు

**- సిఐ బి సునీల్ కుమార్**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

పోలీసు వాహనంలో రీల్ చిత్రీకరించి పోలీసుల పరువు ప్రతిష్ట లకు భంగం కలిగించేల వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరోడ్రం వద్ద ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో, పెట్రోలింగ్ వాహనం ముందుకు వెళ్లే పరిస్థితిలేని సమయంలో, అదే అదునుగా ఇద్దరు యువకులు ఆగి ఉన్న పోలీసు వాహనంలో అనుమతి లేకుండా కూర్చుని, దిగుతున్న సమయంలో అధికారి అనుమతి పొందకుండా వీడియోలను చిత్రీకరించి వాటిని సోషల్ మీడియాలో అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన ఇద్దరిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 714 /2025 యూ/సెక్షన్ 329(4),292 బి ఎన్ ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు పరువు ప్రతిష్టలను భంగం కలిగించేలా వ్యవహరించే ఎలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.